క్లుప్తంగా

అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు


పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంఘం బాధ్యులు

ఖమ్మం సహకారనగర్: జిల్లా అదనపు కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డి.మధుసూధన్ నాయక్‌ను తెలంగాణ రాష్ట్ర డీలర్స్ వెల్ఫేర్స్ సొసైటీ జిల్లా బాధ్యులు శనివారం సన్మానించారు. అదే విధంగా జిల్లా పౌరసరఫరాల శాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన పద్మజను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మోటమ్రరి చంద్రశేఖర్, మురళీ, నాయకులు రఫీ, సుధాకర్, బిచ్చు నాయక్ పాల్గొన్నారు.

నేడు మిద్దె తోటల పెంపకంపై సదస్సు

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని కవిరాజ్‌నగర్ సాయిబాబా ఆలయం వద్ద ఆదివారం మిద్దె తోటల పెంపకంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఖమ్మం నగర మిద్దె తోటల పెంపకందారుల ప్రతినిధులు కోసూరి ప్రసాద్, కుతుంబాక మాధవి తెలిపారు. సదస్సులో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. పాల్గొనేవారు తమ పేర్లను 9866562818, 9866110034 నంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

ఖమ్మంవైద్యవిభాగం: ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ యునాని వైద్యాధికారి శంకర్ అన్నారు. స్థానిక సంభానినగర్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో 230 మంది చికిత్స పొందినట్లు వైద్యాధికారి అన్నారు.

'మిషన్ ఇంద్రధనుష్' విజయవంతం చేయండి

రఘునాథపాలెం: ఈ నెల 7నుంచి 12 వరకు నిర్వహించనున్న మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సీహెచ్ రమణ పేర్కొన్నారు. మండలంలోని మంచుకొండ పీహెచ్‌సీలో శనివారం నిర్వహించిన ఆశా డే లో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో అర్హులైన గర్భిణులు, చిన్నారులను గుర్తించి నూరుశాతం టీకాలు వేయాలన్నారు. డాక్టర్ సంధ్యారాణి, హెచ్ఈఓ శ్రీనివాసరావు, హెచ్‌వీ రజని, నిర్మల జ్యోతి, ఫ్రాన్సిస్, నర్సయ్య పాల్గొన్నారు.

వసతిగృహాల్లో వాటర్‌ప్లాంట్లు కరువు

ఖమ్మంమయూరిసెంటర్: ఎస్సీ సంక్షేమ వసతిగృహాల్లో వాటర్‌ప్లాంట్‌లు కరువయ్యాయని, ఉన్నవి కూడా మరమ్మతులకు గురై స్టోర్ రూమ్‌లకు పరిమితమయ్యాయని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ఎన్ఎస్పీ క్యాంపులో కాంప్లెక్స్ వసతిగృహం ప్రహరీ కూలిన ప్రాంతంలో శనివారం సర్వే చేపట్టారు. వసతిగృహాల్లోని వాటర్‌ప్లాంట్లు గోడ లేకపోవడంతో వసతిగృహంలోకి పందులు, కుక్కలు, విషపురుగులు వస్తున్నాయన్నారు. నాయకులు బొట్ల సాగర్, ఎస్.చిరంజీవి, గుమ్మడి భిక్షం, కిరణ్, శాంతయ్య, భద్రం పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి కల్యాణం

కూసుమంచి: మండలంలోని జీళ్లచెరువు శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం వెంకటేశ్వర స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు సాయినాథ్, సీతారామానుజాచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణ నడుమ కల్యాణ క్రతువును నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ బూర్లె వీరబాబు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

ఖమ్మంక్రైం : ఒడిశాకు హైదరాబాద్‌కు తరలిస్తున్న ఆరు కేజీల గంజాయిని ఖమ్మం కొత్త బస్టాండ్‌లో శనివారం టూటౌన్ ఎస్సై తోట నాగరాజు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న ఒడిశాకు చెందిన సుభాష్, సమీర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంరూరల్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు శీలం పూలమ్మ అన్నారు. పీఓడబ్ల్యూ, పీవైఎల్ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా శనివారం మండలంలోని ఎం.వెంకటాయపాలెంలో పీహెచ్‌సీలో సర్వే చేశారు. నాయకులు లలిత, మామిడాల. వెంకటేశ్వర్లు, సంపత్, స్వరూప, పాపమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబీ
వినోద	మెగ్ 2
సాయిరాం	హెబ్బులి, బ్రో
ఆదిత్య	బ్రో
శ్రీనివాస	ఎల్‌జీఎం

- ఖమ్మం గాంధీచౌక్



మొక్కజొన్న కంకులకు వానాకాలం ఓ ప్రత్యేకం. వానాకాలం ఆరంభానికి ముందే మక్కల పంటను రైతులు సాగుచేస్తారు. వర్షాలు కురిసే సమయంలో మొక్కజొన్న కంకులను తినేందుకు జనాలు ఇష్టపడుతుండటంతో విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. జనసంచారం ఉండే ప్రాంతాల్లో పచ్చి కంకులను కాల్చుతూ, ఉడక బెడుతూ విక్రయిస్తున్నారు. ఇక కొందరు పచ్చి కంకులను కొనుగోలు చేసుకొని ఇళ్ల వద్ద కాల్చుకొని, ఉడకబెట్టి తింటారు. మొక్కజొన్నలతో గారెలు, గింజల నుంచి పేలాలు, కార్న్ ఫ్లేక్స్, స్వీట్ కార్న్ కూడా ప్రత్యేకంగా లభిస్తాయి. ఈ సీజన్‌లో మొక్కజొన్న కంకుల విక్రయాలు, ప్రయోజనాలపై 'సండే' స్పెషల్...

– ఖమ్మంవ్యవసాయం

ప్రత్యేకంగా తినడానికి..

జోరుగా మొక్కజొన్న కంకుల విక్రయాలు

- ఉడకబెట్టిన, కాల్చిన వాటికి క్రేజ్
- పోషకాలు సైతం మెండుగా..

సండే స్పెషల్


కంకులు కాల్చుతున్న విక్రయదారురాలు


హోల్‌సేల్ దుకాణంలో కుప్పగా ఉన్న కంకులను కొనుగోలు చేస్తున్న రిటైల్ వ్యాపారి

పోషకాలు మెండుగా..

మొక్కజొన్నల్లో శరీరానికి కావాల్సిన పోషకాలు మెండుగా ఉంటాయి. రక్తహీనతను తగ్గించి, జీర్ణక్రియ బాగుంటుంది. మూత్ర పిండాలు బాగా పనిచేస్తాయి. మలబద్ధకం లేకుండా చేస్తుంది. శరీరంలోని కొవ్వును నియంత్రణలోకి తీసుకొస్తుంది. మొక్కజొన్నల్లోని లవణాలు, విటమిన్లు ఇన్సులిన్‌పై ప్రభావం చూపుతాయి. గర్భిణులకు పోషకాలు లభిస్తాయి. మొక్కజొన్న శరీరానికి ఓ ఔషధంగా పనిచేస్తుందనటంలో సందేహం లేదు.

వేరే జిల్లాల ఉంచి దిగుమతి..

జిల్లాలో పండించిన మొక్కజొన్న కంకులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి నుంచి కూడా వ్యాపారులు దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. జిల్లాలో స్థానికంగా పండించే కంకులను ఎక్కడికక్కడే పచ్చికంకులుగా రైతులు విక్రయిస్తుండగా, కొందరు రైతుల వద్ద కొనుగోలు చేసి మారు బేరగాళ్లుగా విక్రయిస్తున్నారు. ఇక ఖమ్మానికి మెదక్, సిద్దిపేట, గజ్వేల్, హన్మకొండ, జనగామ వంటి జిల్లాల నుంచి భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లెందు, టేకులపల్లి, గుండాల, పాల్వంచ మండలాల నుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు టన్నుల కొద్ది కంకులను దిగుమతి చేసుకొని రిటైల్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. నగరంలో ఉన్న హోల్‌సేల్ వ్యాపారులు ప్రస్తుత సీజన్‌లో నిత్యం 50 టన్నుల మొక్కజొన్న కంకులను దిగుమతి చేసుకుంటున్నారు. ఒక్క ఖమ్మం నగరంలోనే 10 టన్నుల మొక్కజొన్న కంకులను విక్రయిస్తుంటారు. మిగిలిన కంకులను వైరా, మధిర, సత్తుపల్లి తదితర ప్రాంతాలకు విక్రయిస్తుంటారు.

వందకు నాలుగు కేజీలు..

మొక్కజొన్న కంకులు రూ.100లకు నాలుగు కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. కిలో మాత్రమే కావాలంటే రూ.30లకు విక్రయిస్తున్నారు. ఇక రహదార్ల వెంట కాల్చే కంకులు సైజును బట్టి ఒక్కొక్కటి రూ. 10 నుంచి రూ. 20లు, ఉడకబెట్టి కంకులను కూడా రూ. 20లకు ఒక కంకి చొప్పున విక్రయిస్తున్నారు.

వానాకాలం తప్పక తింటాం..



వర్షాకాలంలో మొక్కజొన్న కంకుల కోసం వెతుకుంటాం. ఎక్కడ విక్రయిస్తే అక్కడకు వెళ్లి కొనుగోలు చేస్తాం. అనేక పోషకాలు ఉన్న మొక్కజొన్న కంకుల్లో ఉంటాయి. సీజన్‌లో ఆయా వంటకాలు ఇంట్లో చేస్తారు. మొక్కజొన్నల్లో పోషకాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

– తోటకూర వెంకటేశ్వర్లు, ట్రంక్‌రోడ్, త్రీటౌన్, ఖమ్మం

నిత్యం 5 టన్నుల విక్రయిస్తాం..



కంకులను సీజనల్‌గా విక్రయిస్తాం హోల్‌సేల్‌గా నిత్యం ఐదు టన్నుల వరకు విక్రయిస్తాం. స్థానికంగా ఆశించిన మేరకు లభ్యత లేకపోవటంతో సుదూర ప్రాంతాల నుంచి కంకులను ఆర్డర్లపై తెప్పించి విక్రయిస్తుంటాం. వినియక చవితి ఉత్సవాల వరకు విక్రయాలు అధికంగా ఉంటాయి.

– అన్నపు మల్లిఖార్జునరావు, జై శ్రీరామ్ మర్చంట్స్, కస్బా బజార్

కూలి గిట్టుబాటవుతుంది..



రోజుకు 20 కిలోల కంకులు కాల్చి అమ్ముతా. వర్షం కురిసిన రోజు 40 కిలోల వరకు కాల్చి విక్రయిస్తా. ఇక కిలో రూ. 30ల చొప్పున పచ్చికంకులు విక్రయిస్తా. వానకురిసిన రోజున గిరాకీ ఉంటుంది. లేదంటే అంతంత మాత్రంగా విక్రయాలు ఉంటాయి. అటో ఇటో రోజు కూలీ గిడుతుంది

– వెంకమ్మ, కంకుల విక్రయదారురాలు, శ్రీనివాస్‌నగర్

సమ్మె మరింత ఉధృతం చేస్తాం


మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

రఘునాథపాలెం: పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం ఇప్పటికైనా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మా విష్ణువర్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రఘునాథపాలెంలోని ఆఫీస్ వద్ద పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, జేఏసీ కన్వీనర్ పిట్టల మల్లయ్య, నాయకులు ఉపేంద్ర, బానోతు మంగీలాల్, రాజగోపాల్, నారాయణ కనకరాజు, సీతారాములు, కృష్ణ, సుమన్, వెంకటేశ్వర్లు, లలితమ్మ, రేణుక, నాగమణి, పూజ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు టికెట్లు ఇచ్చిన వారికే మద్దతు..

నేలకొండపల్లి: పాలేరులో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్లు ఇవ్వాలని, ఏ పార్టీ అయితే బీసీలకు టికెట్ ఇస్తుందో తమ సంఘం మద్దతు ఉంటుందని బీసీ జేఏసీ పాలేరు డివిజన్ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. మండలంలో కొత్తకొత్తూరు లో దేవరశెట్టి రాము అధ్యక్షతన శనివారం సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలేరులో బీసీలను రాజకీయ పార్టీలు విస్మరిస్తున్నారన్నారు. అనంతరం మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తొగాటి నాగచారీ, ప్రధాన కార్యదర్శిగా పిట్టల సూరిబాబు, ఉపాధ్యక్షులుగా జడ కోటేశ్వరరావు, తుడిమళ్ల ఉపేంద్రచారి, సహాయ కార్యదర్శిగా బండి బ్రహ్మం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా మండలాధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం మామిళ్లగూడెం: అరెస్టు చేసిన పీడీఎస్‌యూ విద్యార్థి సంఘ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పీవైఎల్, పీఓడబ్ల్యూ, ఇఫ్టూ నాయకులు కోలా లక్ష్మీనారాయణ, రమేష్, జానకి, శుభాన్, ఉమాశంకర్‌లు మాట్లాడుతూ... విద్యార్థి సంఘం నాయకులను అరెస్టుచేయటం దారుణమన్నారు. నాయకులు సుదర్శన్, ఉప్పలయ్య, మోహన్, పటేల్, వీవీరావు, మల్లేశ్, శ్రీను, నాగేశ్వరరావు, సాగర్, పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ధర్నా..


ధర్నా నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: కరోనా కష్టకాలంలో కష్టపడి పనిచేసిన వారికి అరెస్టులు బహుమానమా అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహరావు అన్నారు. రెండో ఏఎన్ఎంల అక్రమ అరెస్టులకు నిరసనగా కలెక్టరేట్ ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న వారిని అరెస్టు చేయటం దారుణమన్నారు. యూనియన్ అధ్యక్షురాలు వనజ, నాయకులు సుదర్శన్, ఉప్పలయ్య, మోహన్‌రావు, పటేల్, వీవీరావు, మల్లేశ్, శ్రీను, నాగేశ్వరరావు, సాగర్, రామకృష్ణ పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం

కూసుమంచి: మండలంలోని గోరీలపాడుతండా శివారు ఒంటిగుడిసె తండాలో రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రహదారుల పనులను శనివారం ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్ ప్రారంభించారు. సర్పంచ్ బాణోత్ సరస్వతీ, వార్డు సభ్యులు ఉన్నారు.

తల్లిపాల వారోత్సవాలు


ఖమ్మంగాంధీచౌక్: గుట్టలబజార్‌లో ర్యాలీ..


రఘునాథపాలెం: పుటానితండాలో..

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని గాంధీనగర్ సర్కిల్ గుట్టలబజార్-2 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులు, లబ్ధిదారులతో గుట్టలబజార్‌లో ర్యాలీ నిర్వహించారు. 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు, గాంధీనగర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యవతి, అంగన్‌వాడీ టీచర్ అంజూర తదితరులు పాల్గొన్నారు.


రఘునాథపాలెం: మండలంలోని రాంక్యాతండా, సెక్టార్ పరిధిలోని పుటానితండాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు పై ర్యాలీతీశారు. సర్పంచ్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, స్వప్న, సత్యావతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'ప్రియదర్శిని' విద్యార్థినుల ప్రతిభ


విద్యార్థినులను అభినందిస్తున్న యాజమాన్యం

ఖమ్మంరూరల్: జేఎన్‌టీయూ, జే హబ్ సంయుక్తంగా నిర్వహించిన ఐడియా ఎక్స్‌యింట్ ప్రోగ్రాం 2023లో మండలంలోని పెదతండాలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్ అన్నారు. ఎంపికైన విద్యార్థులను శనివారం కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 70 కళాశాలలు ఈ విభాగంలో పాల్గొనగా టర్నింగ్ హుమిడ్ హెయిర్ ఇన్‌టూ వాటర్ అనే అంశంపై కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థినులను చైర్మన్ కె. నవీన్‌బాబు, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ వి. నాగరాజు, పలు విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

'స్మార్ట్‌కిడ్జ్'లో స్నేహితుల దినోత్సవం


ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లతో చిన్నారులు

ఖమ్మం సహకారనగర్: స్థానిక స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో శనివారం స్నేహితుల దినోత్సవం సంబురంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు తమ మిత్రుల చేతికి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టి తమ ఆత్మీయతను పంచుకున్నారు. కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ.. చిన్నతనంలో ఏర్పడిన స్నేహభావం కలకాలం నిలిచి ఉంటుందన్నారు. విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రాంమూర్తి డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లో రిజర్వేషన్ కల్పించాలని, సమస్యల పరిష్కారానికి ఈనెల 8న చలోఢిల్లీని జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో జంగం వేణు, రమణ యాదవ్, రమణకుమార్, శ్రీనివాస్, వెంకట్రామయ్య, మహేష్ పాల్గొన్నారు.

కేఎంసీ ఆదాయంపై దృష్టి సారించండి


మాట్లాడుతున్న కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మంమయూరిసెంటర్: ఎన్నికల విధులతో పాటు కేఎంసీ ఆదాయంపై దృష్టిసారించాలని బిల్ కలెక్టర్లను కమిషనర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కేఎంసీలో బిల్ కలెక్టర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులు, బిల్ కలెక్టర్లు ఎన్నికల విధులు నిర్వర్తిస్తూనే ఈ నెలలో పన్నులు వసూలు చేయాలన్నారు. నగరంలో పారిశుద్ధ్యంపై పూర్తి స్థాయి దృష్టి సారించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను కమిషనర్ ఆదేశించారు. ఎస్సైలు ఇతర పనులపై దృష్టిసారించకుండా వారికి కేటాయించిన పనులను మాత్రమే చేయాలని సూచించారు. కేఎంసీలోని విభాగాల అధికారులు లాగిన్‌లను వారి వద్దనే ఉంచుకోవాలని, కంప్యూటర్ ఆపరేటర్లకు యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లు, కీలు ఇవ్వవద్దని ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీ బి.మల్లీశ్వరి, ఏఎంసీ సత్యనారాయణరెడ్డి, ఆర్వో జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీకి విభాగాలు కేటాయింపు..

కేఎంసీ నూతన అసిస్టెంట్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి.సత్యనారాయణరెడ్డికి పలు విభాగాల బాధ్యతలను అప్పగిస్తూ కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి ఉత్తర్వులు ఇచ్చారు. రెవెన్యూ సెక్షన్, ఆసరా పెన్షన్, కార్పొరేషన్ రుణాలు, నల్లా కనెక్షన్ల విభాగాల బాధ్యతలను ఏఎంసీకి అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇక నుండి ఆయా విభాగాల పనితీరు, విధులు అన్ని ఏఎంసీ సత్యనారాయణరెడ్డి పర్యవేక్షించనున్నారు.

మోటారు చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు


ట్రాఫిక్ ఏసీపీని సత్కరిస్తున్న నాయకులు

ఖమ్మంక్రైం: మోటారు చట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి అన్నారు. శనివారం ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయంలో ఆయన మోటార్ ద్విచక్రవాహనాల మెకానిక్‌ల సంఘం నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత అత్యంత వ్యయంతో కొనుగోలు చేసిన ద్విచక్రవాహనాలకు భారీ శబ్దాలు వచ్చే పరికరాలను అమర్చుకునేందుకు మెకానిక్‌ల వద్దకు వస్తారని, అలాంటి పనులు చేయొద్దని తెలిపారు. శబ్ద కాలుష్య సహిత వాహనాలతో ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించొద్దని పేర్కొన్నారు. అనంతరం ఏసీపీని ఘనంగా సత్కరించారు. సీఐ అశోక్, మెకానిక్‌ల సంఘం అధ్యక్షుడు వంగాల కొండల్‌రావు, రమేష్, మురళి, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బోడేపూడి వర్ధంతి


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఖమ్మంరూరల్: మాజీ ఎమ్మెల్యే దివంగత బోడేపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి సభ మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బోడేపూడి చిత్రపటానికి నివాళులర్పించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ... పేదల, కార్మికుల చట్టపరమైన హక్కుల కోసం ఎన్నో పోరాటాల్లో పాల్గొని తనదైన శైలిలో వ్యవహరించి ఇప్పటికీ ప్రజలకు గుర్తుండి పోయిన నాయకుడన్నారు. నండ్ర ప్రసాద్, వెంకటేశ్వరరావు, సంగయ్య, నాగేశ్వరరావు, మురళీకృష్ణ, గోగుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలని, ప్రజా అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్రనాథ్ కోరారు. బీవీకే, సీపీఎం టూటౌన్ కమిటీ ఆధ్వర్యంలో నెల నెలా వైద్యశిబిరంలో భాగంగా శనివారం మంచికంటి హాల్‌లో తెలంగాణ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులు యాలముడి మనోజ్, సి.భారవి, రంజిత్, కొల్లి అనుదీప్, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల రంగారావు, జి.రాజేష్‌లు రోగులను పరీక్షించారు. నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బొగ్గవీటి సరళ, యర్రా శ్రీకాంత్, వై విక్రమ్, వై శ్రీనివాసరావు, మాదినేని రమేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా అమర్జాహాన్ బేగం


మాట్లాడుతున్న సౌజన్య

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా అమర్జాహాన్ బేగం నియమితులైనట్లు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య తెలిపారు. ఈ మేరకు శనివారం సౌజన్య మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేందుకు మహిళలు సైతం కృషి చేయాలన్నారు. అనంతరం ఇన్‌చార్జ్ అమర్జాహాన్ బేగం మాట్లాడుతూ.. బూత్ స్థాయి నుంచి ప్రతీ మహిళను చైతన్య పరిచి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, రజనీ, పుష్ప, వాసవి, రఫీదా బేగం, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

ఖమ్మం మామిళ్లగూడెం: ఆర్టీసీ విలీనం బిల్లును గవర్నర్ వెంటనే సానుకూలంగా స్పందించి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం డిపో ఎదుట ఆర్టీసీ ఉద్యోగులు నల్లబాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. డిపో ఎదుట బైఠాయించి రెండుగంటల పాటు డిపో నుంచి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డిపో సీఐ రామయ్య మాట్లాడుతూ... ఆర్టీసీని విలీనం చేయడానికి సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డీఎం బి.శ్రీనివాస్, వెల్ఫేర్ బోర్డు మెంబర్ శ్రీనివాసరావు, నాయకులు వినోద్ కుమార్, బీఎస్‌రెడ్డి, ఎస్ఎస్ రామయ్య , రోశయ్య, రవి, యాదగిరి, ఎస్‌కె.లాల్, జయశ్రీ, మాధవి, సుల్తానా, జ్యోతి, బేబీ, మంజుల పాల్గొన్నారు.

ప్రజల సొమ్మును దోచుకున్న పాలకులు


పార్టీలో చేరిన వారితో తిరుమలరావు

నేలకొండపల్లి: దేశంలో, రాష్ట్రంలో పాలకులు ప్రజల సొమ్మును దండుకున్నారని, అధికారం అడ్డుపెట్టుకుని దోచుకున్న సొమ్ముతో తిరిగి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ కోర్ కమిటీ సభ్యుడు నల్లమోతు తిరుమలరావు ఆరోపించారు. మండల కేంద్రంలో పాలేరు ఎన్నికల కార్యాలయం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోచుకున్న సొమ్ము ఖర్చు పెట్టేందుకు పోటీలు పడుతున్నారన్నారు. అవినీతి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణలో కాలేజీలు, పాఠశాలల వద్ద సిగిరెట్లు, గంజాయి, బడ్డీకొట్ల వద్ద బెల్ట్‌షాపులు ఏర్పాటుచేసి యువత, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తూ తెలంగాణను వల్లకాడు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన యువత పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పంచాయతీ కార్మికుల శిబిరం ను సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఇన్‌చార్జ్ పసుమర్తి శ్రీనివాస్, సాయినాథ్, ఎస్‌కె.హసీనా, యస్.రాంబాబు, మహేష్, ఎన్.నరేష్, కనకపూడి రవి, దివ్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాఠాన్ని అర్థం చేసుకుని బోధించాలి..

ఖమ్మం సహకారనగర్: ఉపాధ్యాయులు చెప్పబోయే పాఠాన్ని ముందుగా చదివి అర్థం చేసుకొని విద్యార్థులకు బోధించాలని పాఠశాల అధ్యక్షులు గొంగూర వెంకటేశ్వర్లు అన్నారు. నగరంలోని శ్రీరామకృష్ణ విద్యాలయంలో నిరంతర ప్రశిక్షణ వర్గ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న 15 పాఠశాలల్లో పని చేస్తున్న ఆచార్యుల రెండు రోజుల నిరంతర ప్రశిక్షణ వర్గను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. వేమవరపు సుబ్బారావు, చింతకింది కృష్ణమూర్తి, పాఠశాల కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం సంతోషా గౌతమ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌పీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 1994-98బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 25 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ప్రిన్సిపాల్ జోసెఫ్ సార్, టీచర్స్ జాన్, భుజంగ రావు, సత్యజీత్, వేణు, శర్మ, మాధవి, ఇందిరా, ఇతర టీచర్స్ ను శాలువా, మెమెంటోలతో సత్కరించి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు సంతోష్, గుర్రం సుమన్, సందీప్, చైతన్య, ప్రకాష్ పాల్గొన్నారు.